# కలెక్టరేట్ లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జనవరి 26, (తెలంగాణ దిశ) :** శామీర్ పేట్ అంతాయిపల్లిలోని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు సభికులను ఆకట్టుకున్నాయి. కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి మాట్లాడుతూ జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ఎంతో ముందంజలో ఉందని అన్నారు. మరింత ముందుకు తీసుకెళ్లేందుకు అధికారులు, ప్రజా ప్రతినిధుల సమన్వయం, సహకారం ఎంతో అవసరమని జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి అన్నారు.



మల్కాజిగిరి డిసిపి సిహెచ్. శ్రీధర్, జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం గత సంవత్సర కాలంగా జిల్లా వ్యాప్తంగా చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి కలెక్టర్ తెలిపారు. అనంతరం ఉద్యోగ నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారికి కలెక్టర్ ప్రశంసా పత్రాలు అందజేసారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ హరిప్రియ, వివిధ శాఖల జిల్లా అధికారులు, పోలీసు శాఖ ఉన్నతాధికారులు, కలెక్టరేట్ ఎఓ, విద్యార్థులు తదితరులు

# నాగారంలో రూ. 40 కోట్ల విలువ చేసే ప్రభుత్వ భూమి కబ్జా



**నాగారం, జనవరి 26, (తెలంగాణ దిశ) :**మేడ్చల్ జిల్లా కీసర రెవెన్యూ పరిధిలోని నాగారంలో ప్రభుత్వ స్థలం 291లో అక్రమ నిర్మాణాలు ఊపందుకున్నాయి. నాగారం ప్రధాన రహదారిపై ఉన్న ప్రభుత్వ స్థలం 291 లో అక్రమార్కులు రెచ్చిపోతున్నారు. భారీ కాంపౌండ్ వాల్.నిర్మాణంతో పాటు అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు. సుమారుగా రూ. 40 కోట్ల విలువచేసే ప్రభుత్వ భూమి కబ్జాకు




గురైంది. ఘట్కేసర్ సర్కిల్ పరిధిలోని నాగారం డివిజన్ లో ప్రభుత్వ స్థలం 291 లో గత కొన్ని సంవత్సరాలుగా ఎన్నోసార్లు మున్సిపల్, రెవిన్యూ అధికారులు అక్రమ నిర్మాణాలను తొలగించినప్పటికీ కబ్జాదారులు రెచ్చిపోతున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి ప్రజా అవసరాలకు ఉపయోగించాల్సిన ప్రభుత్వ భూమిని కాపాడి బోర్డు ఏర్పాటు చేసి కబ్జాదారులపైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

# విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన డాక్టర్ రమాదేవికి ప్రశంసా పత్రం

**కుషాయిగూడ, జనవరి 26, (తెలంగాణ దిశ) :** కుషాయిగూడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (జమ్మిగడ్డ) మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జి రమాదేవి విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి చేతుల మీదుగా ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం లో జరిగిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా వ్యాప్తంగా విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన అనేక మంది ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఇందులో భాగంగా పిహెచ్ సి డాక్టర్ రమాదేవి ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా పనిచేస్తానని అన్నారు. విధి నిర్వహణలో సహకరించిన సిబ్బంది, నర్సులు, ఆశా కార్యకర్తలకు ఈ సందర్భంగా ఆమె కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా కలెక్టర్, జిల్లా



వైద్య ఆరోగ్యశాఖ అధికారుల ప్రోత్సాహంతో మరింత బాధ్యతతో పనిచేసేందుకు ఈ ప్రశంసా పత్రం ఎంతో ప్రేరణగా నిలుస్తుందని అన్నారు. భవిష్యత్తులో కూడా ప్రభుత్వ ఆరోగ్య పథకాలను ప్రజల వరకు సమర్థవంతంగా తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని తెలిపారు.

# శ్రీ వాసవి సత్రంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**కీసర, జనవరి 26, (తెలంగాణ దిశ) :** కీసరగుట్ట శ్రీ వాసవి ఆర్యవైశ్య నిత్యాన్నదాన సత్రం ఆవరణలో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కీసర సర్కిల్ ఇన్ స్పెక్టర్ అర్వపల్లి ఆంజనేయులు ముఖ్యఅతిథిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. జాతీయ గీతాపాలన అనంతరం ఆయన ప్రసంగిస్తూ దేశ స్వాతంత్ర్యానికి, రాజ్యాంగానికి ఉన్న విలువలను



గుర్తు చేశారు. ప్రతి పౌరుడు రాజ్యాంగాన్ని పరిరక్షించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు, శ్రీ వాసవి ఆర్యవైశ్య నిత్య అన్నదాన సత్రం అధ్యక్షుడు రమేష్ గుప్తా, ప్రధాన కార్యదర్శి బచ్చు నగేష్ గుప్తా,నలంద స్కూల్స్ కరస్పాండెంట్ రాయల భాస్కర్ గుప్తా, వాసవి సత్రం ప్రతినిధి రాజు గుప్త, గురుకుల పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

# ఏఐటీయుసి ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**భువనగిరి, జనవరి 26, (తెలంగాణ దిశ) :**ఏఐటియుసి ఆధ్వర్యంలో సోమవారం భువనగిరిలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భువనగిరి డెవలప్ మెంట్ ఫోరమ్ వ్యవస్థాపక అధ్యక్షులు మెరుగు మధు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ 1950 జనవరి 26వ తేదీన సంపూర్ణ స్వాతంత్ర దేశంగా భారతదేశం ఆవిర్భవించిందని



అన్నారు. రాజ్యాంగ పరిషత్ కు డాక్టర్ రాజేంద్రప్రసాద్, ముసాయిదా కమిటీకి డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ నాయకత్వం వహించి రాజ్యాంగాన్ని దేశానికి అందించారని గుర్తు చేశారు. ఎంతోమంది మహనీయుల త్యాగఫలంతోనే స్వేచ్ఛ, స్వాతంత్రాలతో జీవిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇమ్రాన్ అబ్దుల్ శోభన్ బాబు సామల భాస్కర్ మాటూరి అశోక్ పూస శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీనివాస్ నగర్ లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**ఏఎస్ రావునగర్, జనవరి 26, (తెలంగాణ దిశ) :**ఏఎస్ రావునగర్ పరిధిలోని శ్రీనివాస్ నగర్ లో సోమవారం గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి, కాలనీ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్



అధ్యక్షులు దుడక దశరథ, కార్యదర్శి చంద్రారెడ్డి కోశాధికారి శ్రీనివాస్ రెడ్డి, సలహాదారులు వి. సుభాష్ చంద్రబోస్, శ్రీనివాస్ నగర్ కాలనీ అధ్యక్షులు వివిఎస్ఎన్ సత్యనారాయణ (నాగు), ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, సిహెచ్. రాజిరెడ్డి, జి. రమేష్, ప్రధాన కార్యదర్శి జి. సద్గురు చారి, సంయుక్త కార్యదర్శిగా కె. చంద్ర రెడ్డి, ఎం. శశిధర్ రావు, బి. నరసింహారెడ్డి, కోశాధికారిగా సిహెచ్. కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడుదాం..

## - ప్రజాస్వామ్య పరిరక్షణే ధ్యేయంగా నడుచుకుందాం

## - ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

కాప్రా, జనవరి 26, (తెలంగాణ దిశ) :భారత రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడుదాం.. ప్రజాస్వామ్య పరిరక్షణే ధ్యేయంగా నడుచుకుందామని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా కాప్రా మున్సిపల్ కార్యాలయంలో జరిగిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశం ప్రజాస్వామ్యాన్ని, సమానత్వాన్ని, న్యాయాన్ని తన మార్గదర్శక సూత్రాలుగా ఎన్నుకున్న చారిత్రక దినమే గణతంత్ర దినోత్సవం. 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా



మన రాజ్యాంగం, ప్రజాస్వామ్య విలువల పట్ల బాధ్యతను గుర్తుచేసుకుందామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాప్రా డీసీ శ్రీహరి, నాచారం డీసీ నిత్యానంద్ కార్పొరేటర్ స్వర్ణరాజు, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, పజ్జూరి పావని రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు, జిహెచ్ఎంసి ఉద్యోగులు సిబ్బంది పాల్గొన్నారు.

# బాసురాగడిలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



**గుండ్ల పోచంపల్లి, జనవరి 26, (తెలంగాణ దిశ)** :గుండ్ల పోచంపల్లి డివిజన్ బాసురాగడిలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ సర్కిల్ ఇన్ స్పెక్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ యువత మాదక ద్రవ్యాలకు బానిస కాకుండా క్రీడలలో నైపుణ్యం సంపాదించాలని సూచించారు. సమాజానికి ఉపయోగ పడే పనులు చేయాలని అన్నారు. మహిళా కాంగ్రెస్ మేడ్చల్ ఏ బ్లాక్ అధ్యక్షురాలు తాటికాయల కోమలత మాట్లాడుతూ 1950 జనవరి 26వ తేదీన సంపూర్ణ స్వాతంత్ర దేశంగా భారతదేశం ఆవిర్భవించిందని అన్నారు. రాజ్యాంగ పరిషత్ కు డాక్టర్ రాజేంద్రప్రసాద్, ముసాయిదా కమిటీకి



డాక్టర్ బిఆర్ అంబేద్కర్ నాయకత్వం వహించి రాజ్యాంగాన్ని భారత దేశానికి అందించారని గుర్తుచేశారు. స్వాతంత్ర సమరయోధులను స్మరించుకుని వారి సేవలను గుర్తుచేసుకున్నారు. గణతంత్ర విశిష్టతను తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇన్ స్పెక్టర్ శ్రీనివాస్, బాసురేగాడి మాజీకౌన్సిలర్ రాజకుమారి సుధాకర్, జ్ఞానపూర్ మాజీ కౌన్సిలర్ ఫిలిప్,బాసురేగాడి మాజీవార్డు మెంబర్ మాచర్ల ఐలయ్య, గుండ్ల పోచంపల్లి డివిజన్ మహిళా ఉపాధ్యక్షురాలుశిల్పా, నాయకులు అబ్రర్ ఖాన్, తరుణ్, వంశీ, కుమార్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రగతినగర్ ఎన్టీఆర్ పార్కులో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**కుత్బుల్లాపూర్, జనవరి 26, తెలంగాణ దిశ) :**ప్రగతి నగర్ ఎన్టీఆర్ పార్కు, ఏనుగు బొమ్మల చౌరాస్తాలలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకావిష్కరణ, భరతమాత పూజా కార్యక్రమాలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ పార్కులో జరిగిన భరతమాత పూజలో పలువురు స్థానికులు పాల్గొన్నారు. వందేమాతరం గీతానికి 150 సంవత్సరాలు పూర్తయిన నేపథ్యంలో పూర్తి గేయాన్ని ఆలపించారు. ఏనుగు బొమ్మల చౌరాస్తాలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, భరతమాత పూజ నిర్వహించారు. తదనంతరం మిఠాయిలు పంచుకున్నారు. ప్రగతినగర్ ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాల్లో డాక్టర్ ఎమ్ఆర్ఎస్ రాజు, ప్రొఫెసర్ చంద్రమౌళి, రామారావు, రచ్చ చక్రధర్, సత్య కాటేపల్లి,





రామకిశోర్, గోపాల్ రెడ్డి, సత్యనారాయణ, బండి చంద్రశేఖర్, నాగేశ్వర రావు, విశ్వనాథ్, కెఎస్ ప్రకాశ్, శ్రీనివాస రావు, రంగనాథ్, ఎమ్ విష్ణు, ధారవత్ బాలాజీ నాయక్, కల్యాణి, సుధాకర్, అంకయ్య, వెంకట్, వంశీవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# ద్వారకాపురి కాలనీలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**కుషాయిగూడ, జనవరి 26, (తెలంగాణ దిశ) :**కుషాయిగూడ డివిజన్ ద్వారకాపురి కాలనీలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు, భజరంగ్‌దళ్ ప్రతినిధుల ఆధ్వర్యంలో చిన్నారులతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ



సందర్భంగా పలువురు మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యత గురించి వివరించారు. కాలనీ వాసులంతా ఐక్యతతో కొనసాగాలని ఆకాంక్షించారు. అనంతరం చిన్నారులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు శంకర్, ప్రతినిధులు సుబ్బయ్య, దేవేందర్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# పద్మశాలి టౌన్ షిప్ లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**ఏఎస్ రావునగర్, జనవరి 26, (తెలంగాణ దిశ) :**ఏఎస్ రావునగర్ డివిజన్ పరిధిలోని పద్మశాలి టౌన్ షిప్ శ్రీ భావనాఋషి కో-ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్ ఆధ్వర్యంలో సోమవారం సొసైటీ ముందు మెయిన్ గేట్ ఆవరణలో సొసైటీ అధ్యక్షుడు సీత ఆంజనేయులు పతాక ఆవిష్కరణ గావించారు. ఈ కార్యక్రమానికి కార్యదర్శి పున్న రమేష్, కార్యవర్గ సభ్యులు వీడేం సుదర్శన్, గుర్రం విశ్వేశ్వర్ రావు, కర్నాటి నాగభూషణం, మహిళా కార్యవర్గ సభ్యురాలు బావండ్ల శీవలిల, ప్రత్యేక ఆహ్వానితులు కోట యాదగిరి టెంపుల్ ట్రస్ట్ సభ్యులు, కాలనీ వాసులు, సొసైటీ సభ్యులు తదితరులు పాల్గొని పతాక ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు.



